## ధరణిని తీసేస్తే గొడవలు జరుగుతాయి



ఆత్మకూరు : ధరణి పోర్టల్‌ను తీసేస్తే రైతుల మధ్య గొడవలు జరుగుతాయి. భూములు కబ్జా అయితయ్. గతంలో పట్వారీలతో అనేక కష్టాలు పడ్డాం. సీఎం కేసీఆర్ వల్ల ఆ కష్టాలు తప్పినయ్. ధరణి రావడానికి ముందు భూములపై హక్కులు ఉండేవి కావు. పటేల్, పట్వారీలు ఒకరి భూములను మరొకరి పేర్ల మీద రాసేవారు. రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా పనులు కాకపోయేది. సీఎం కేసీఆర్ ధరణి తీసుకొచ్చి మా సమస్యలను పరిష్కరించారు. తెల్ల కాగితాల మీద రాసుకున్న భూమికి కూడా సాదా బైనామా ద్వారా పట్టాలు అందించారు. కేసీఆర్‌కు ఎంతో రుణపడి ఉంటాం. కాంగ్రెస్ ఏనాడు మా గురించి పట్టించుకోలేదు. వాళ్ల మాటలు నమ్మితే బతుకులు అంధకారమే.

**- మోరే రాజేశ్వర్‌రావు, రైతు, చౌళ్లపల్లి**

## 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుడు మా వల్ల కాదు



గీసుగొండ : 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే మా వల్ల కాదు. దానికయ్యే ఖర్చు ఎక్కడి నుంచి తేవాలి? ఇప్పుడిప్పుడే రైతు బాగుపడుతున్నడు. కాంగ్రెస్ వచ్చి మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు పెడుతామంటే రైతు బతకాలో చావాలో వాళ్లే చెప్పాలె. అమలు కాని హామీలు ఇచ్చుడు కాంగ్రెస్‌కు ఉన్న అలవాటే. మూడు గంటల కరెంటుతో ఎవుసం సాగుతద వాళ్లే చెప్పాలె.. 10 హెచ్‌పీ మోటర్లు పెడితే కరెంటు రాదు కదా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు పేలుడు ఖాయం. కేసీఆర్ సార్ అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం రైతులు బాగుపడవద్దని కుట్రలు చేస్తాండ్లు. 24 గంటల కరెంటుతో ఇప్పుడు మేము సంతోషంగ ఉన్నం. రైతు మంచిగ ఉండుడు కాంగ్రెస్‌కు ఇష్టం లేదు.

**- శిరిశే శ్రీకాంత్, రైతు, కొనాయిమాకుల**



## 2న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

దామెర, నవంబర్ 28: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని డిసెంబర్ 2న ఎంపీపీ కాగితాల శంకర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కాసర్ల రవీందర్ మంగళవారం తెలిపారు. సమావేశంలో మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల కోఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

## ఓటు వేయాలని విద్యార్థుల ప్రదర్శన




ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

నడికూడ, నవంబర్ 28: మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం బస్టాండు కూడలి వద్ద నృత్య ప్రదర్శన ద్వారా ఓటు హక్కు గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, బాబురావు, పర్శవేణి జ్యోతి, రమేష్, అంగన్వాడీ సూపర్‌వైజర్ రోజా రమణి, టీచర్లు భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, శీలం సరిత, తాళ్లపల్లి మంజుల పాల్గొన్నారు.

## మండలానికి చేరుకున్న బీఎస్‌ఎఫ్ బలగాలు

సంగెం, నవంబర్ 28 : సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన పోలీసు బలగాలను సంగెం మండల కేంద్రానికి కేటాయించారు. వంద మంది వరకు బీఎస్‌ఎఫ్ బలగాలు స్థానిక పోలీసుస్టేషన్‌కు చేరుకున్నాయి. మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో ఈ బలగాలు మోహరించనున్నాయి. ఓటర్లు ప్రశాంతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై భరత్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

**కాజీపేటలో పోలీసుల కవాతు**

కాజీపేట : కాజీపేట పరిధిలో పలు ప్రాంతాల్లో మంగళవారం పారా పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా సీఐ సార్ల రాజు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఫాతిమానగర్, దర్గా, బంధం చెరువు, సిద్ధార్థనగర్, ప్రశాంత్‌నగర్, చైతన్యపురి కాలనీలో కవాతు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహారావు, లలితతో పాటు ట్రైనింగ్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి సొమ్ము అందజేస్తున్న పొదుపు సంఘం సభ్యులు

## బాధిత కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

సంగెం, నవంబర్ 28 : కుంటపల్లికి చెందిన చిర్ర సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి ఏకశిలా పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో బీమాతో పాటు బోనస్, పొదుపు డబ్బులు కలిపి రూ 1,01,682 నగదును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిర్ర మొగిలి, కొమ్ముల సామ్యేల్, బొజ్జ సురేశ్, ప్రకాశ్, గోపి, చంద్రకాంత్, సురేందర్, బాబు, ఇంద్రయ్య, శ్రీనివాస్, సంపత్, కుమారస్వామి పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

హనుమకొండ, నవంబర్ 28 : ఎయిడ్స్‌పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హన్మంతు సూచించారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కలిగేలా మంగళవారం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డిసెంబర్ ఒకటిన బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం అధికారులు డాక్టర్ చందూలాల్, డాక్టర్ శ్రీదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



దామెర : పులుకుర్తి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సంగెం : పెద్దతండాలో నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గీసుగొండ : ధర్మారంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### చివరి రోజు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



ఆత్మకూరు : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నడికూడ : ర్యాలీ నిర్వహిసున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆత్మకూరు, నవంబర్ 28 : మండలంలోని అన్ని గ్రామాల్లో చివరి రోజు మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం జోరుగా నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు, మహిళా నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, దుంపల్లపల్లి బుచ్చిరెడ్డి, కాంతాల కేశవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, బొల్లోబోయిన రవియాదవ్, అంబటి రాజస్వామి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కానుగంటి సంపత్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు పూజారి రాముపటేల్, జిన్నా రామకృష్ణారెడ్డి, వంగాల భగవన్‌రెడ్డి, పాపని రవీందర్, వీర్ల వెంకటరమణ, రేవూరి ప్రవీణ్‌రెడ్డి, మాచర్ల రవితేజ, ఎండీ అంకూస్, వేముల నవీన్, పెండ్యాల భిక్షపతి, అర్షం రాజేందర్, నత్తి సుధాకర్, పెరుమాండ్ల భిక్షపతి, పెరుమాండ్ల అనిల్‌కుమార్, రేవూరి సంపత్‌రెడ్డి, సాంబమూర్తి, దేవేందర్, బయ్య భిక్షపతి, రవి, కుమార్, అశోక్, కుమారస్వామి, అయిలయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

**దామెర మండలంలో..**

దామెర : మండలంలోని పులుకుర్తిలో సర్పంచ్ గోవిందు అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఇమ్మడి బాబు, ఈదునూరి మహేశ్, గోవిందు యుగేందర్, పత్తిబాబు, సాంబయ్య, ఎడ్ల రాజాలు, గోవిందు సంధ్య, రాజేశ్వరి, పుష్ప, రజిత, ఆంద్రయ్య, దుబాసి గోపాల్ పాల్గొన్నారు. దమ్మన్నపేటలో సర్పంచ్ పుల్యాల రాణీరఘుపతిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ దుబాసి నవీన్, మాజీ సర్పంచ్ పాండవుల భిక్షపతి, చెక్క కృష్ణ, ల్యాదెళ్లలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు హింగె శ్రీనివాస్, ఎంపీపీ కాగితాల శంకర్, సర్పంచ్ కుక్క శ్రావణ్యఅనీల్, మాజీ ఎంపీటీసీ కన్నెబోయిన రమేశ్, ఊరుగొండలో పెద్దాపురం పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, కునాటి సునీల్‌రెడ్డి, సిలివేరు నర్సయ్య, జన్ను సాంబయ్య, జన్ను సుమన్, అరుణ్ ప్రచారం చేశారు.

**15,16 డివిజన్లలో..**

గీసుగొండ : గ్రేటర్ 15, 16 డివిజన్లలో బీఆర్‌ఎస్ నాయకులు ర్యాలీ, మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించారు. డివిజన్ నాయకుడు సుంకరి శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు గోదాసి చిన్న, కొమ్ముల కిశోర్‌కుమార్, వీరేశం, రాజు, లవ్‌రాజు, బాలయ్య, నవీన్, విజయ్, నర్సయ్య, బాబురావు, రేణుక, ధర్మేంద్ర పాల్గొన్నారు.

**సంగెం, నడికూడ మండలాల్లో..**

సంగెం/నడికూడ : సంగెంతోపాటు నడికూడ మండలాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓట్లేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# చల్లా గెలుపు కోసం కృషి చేస్తాం

### ఎన్‌పీఆర్డీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు




సమావేశంలో మాట్లాడుతున్న నర్సింగరావు

పరకాల, నవంబర్ 28 : పరకాలలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం దివ్యాంగులంతా కృషి చేస్తామని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్డీ ఇండియా) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు అన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు చల్లాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నదన్నారు. దివ్యాంగులను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తేవడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. పరకాల బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి దివ్యాంగులు ఏకగ్రీవ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేల వరకు పెంచుతున్నట్లు మ్యానిఫెస్టోలో పొందుపరచడం దివ్యాంగులపై బీఆర్‌ఎస్‌కు ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతుందన్నారు. దివ్యాంగులంతా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూదమల్ల ప్రశాంత్, నాయకులు బొల్లారం సంజీవ, గూడ కొమురయ్య, పెండెల భిక్షపతి, జన్ను నర్సయ్య, డాక్టర్ శ్యాంప్రసాద్, ఈర్ల కుమార్, పోరండ్ల మహేశ్వర్, బట్టి లోకేశ్, కోడెపాక కుమార్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

పరకాల, నవంబర్ 28 : మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో బయ్య మధుకర్, బొజ్జం రాజేందర్, పట్టేం రాజేశ్, బొల్లికొండ మురళి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చింతిరెడ్డి సాంబరెడ్డి, సర్పంచ్ దూమాల శ్రీనివాస్, బొజ్జం రమేశ్, బయ్య రాజేందర్, బొజ్జం రవి, దొమ్మటి మహేందర్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న మధుసూదన్‌రెడ్డి